DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, నవంబర్ 5, 2025

# నేడు కార్తీక పౌర్ణమి ముస్తాబైన శైవ క్షేత్రాలు

## శివనామస్మరణతో మార్మోగనున్న దేవాలయాలు

నేడు కార్తీక పౌర్ణమి పర్వదినం కానందున భద్రాద్రి కొత్తగూడెంలోని శైవ క్షేత్రాలతో పాటు ఇతర దేవాలయాలు ముస్తాబయ్యాయి. భక్తులు కార్తిక మాసంలో వచ్చే పౌర్ణమి ని అత్యంత పవిత్రంగా భావిస్తారు. తెల్లవారుజాము నుండే గోదావరి తీరాన పుణ్యస్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో శివ కేశవుల దర్శనాలు చేసుకుంటారు.

-భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డీడీ9 వార్త



6 లో





# రేగా జోరు ప్రత్యర్థుల్లో బేజారు

పినపాక మీద పట్టుసాదించెందుకు కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసిన రేగ కాంతారావు చెరిస్మా ముందు నిలబడ లేదనే చెప్పాలి,కాంగ్రెస్ ఎంఎల్ ఏ టికెట్ గెలిచిన అది అప్పుడు మార్పు కోసం జరిగిన వేవ్ లో కొట్టుకుపోయిందే తప్ప రేగా పై కాదంటున్నారు నిపుణులు కాంతారావు పేద కుటుంబంలో పుట్టి మారుమూల గ్రామాల్లో పెరిగి పిఇటి టీచర్ అయి ఉండడం వలన పేదల కష్టాలు ప్రజా సమస్యలు దగ్గరుండి చూడడం తో ప్రజలకు కనీస అవసరాలు తీర్చి పినపాక ప్రజలకు బంధువు గా మారాడు యువత మొత్తం తనవైపు ఉండడం తో క్రేజ్ బాగా సంపాదించాడు అధికారం ఉన్న లేకపోయినా సమస్య పట్ల స్పందించే గుణమే అతన్ని అందలం ఎక్కించింది పదవి అలంకారం మాత్రమే అని మరొకసారి మొన్న జరిగిన గుంతలతో సెల్ఫీ సోషల్ మీడియా వేదికగా చెప్పట్టిన కార్యక్రమానికి విపరీతమైన ఆదరణ లభించడంతో రుజువైంది. అంతేకాదు రేగ నియోజకవర్గం పినపాక ఒక్కటే అయినా భద్రాదికొత్తగూడెం,ములుగు రెండు జిల్లాలు ప్రజలు ఆదరణ పొందారు ఒక్క పిలుపుతో రెండు జిల్లాలు కదిలివచ్చాయంటె రేగ స్టామినా ఏంటి అనేది ఇప్పటికే నిరూపితమైందనే చెప్పాలి.

-మణుగూరు, (డిడి9 వార్త)

- అధికారులతో అత్యవసర సమావేశం
- డిజిటల్ క్యాంపెయినింగ్‌లో హోరెత్తిన రేగ జోరు
- విమర్శకులు సైతం వావ్ అనేలా కార్యక్రమం
- రేగ దెబ్బకు సోషల్ మీడియా షేక్



- అభివృద్ధి లోపాలను బహిర్గతం చేస్తూ కాంగ్రెస్ పై సూటి ప్రశ్నలు
- రోడ్లు నరకానికి మార్గాలుగా మారిన పట్టించుకోరా" అంటూ తీవ్ర విమర్శలు
- రహదారి బాగుచేయకపోతే బిటీపిఎస్ ముందు కూర్చుంటానని అల్టిమేటం
- డిఎంఎఫ్టీ లెక్క తేల్చాలి,ప్రజలకు చెప్పాలని ఆదేశం
- నవంబర్ 7 తర్వాత ఇసుక లారీలు ఒక్కటి కూడా రోడ్ మీద తిరగనివ్వమని హెచ్చరిక
- బి ఆర్ ఎస్ కార్యకర్తలకు నాయకులకు ప్రభుత్వం పై యుద్ధానికి సిద్దం కావాలని పిలుపు
- రేగా వార్నింగ్ కి దిగివచ్చిన అధికార యంత్రాంగం
- రోడ్ల కోసం రూ. 2.5 కోట్ల చెక్ ను కలెక్టర్ కు అందజేసిన బిటీపిఎస్ బిచ్చన్న
- కాంతరావు పిలుపుతో అలెర్ట్ అయిన కలెక్టర్

## గుంతలతో సెల్ఫీ కార్యక్రమం

ప్రభుత్వాన్ని ఎండగట్టే ప్రయత్నం

2 లో





6 లో

## ప్రమాదాలకు నిలయం జాతీయ రహదారి

మంత్రి మా రోడుని బాగు చేయించండి తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రజల విజ్ఞప్తి

## జీన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి

- రైతులు బంద్‌లో ఎవరూ పాల్గొన రాదు
- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




4 లో

## గోదావరిలో గల్లంతైన యువకుడు మృతి

- అన్నారం బ్యారేజ్ వద్ద మృతదేహం లభ్యం

8 లో

## శాఖల వారీగా నివేదికలు తయారు చేయాలి

– పలు పథకాల అమలుపై వివరాలు అందించాలి

– కలెక్టర్ రాహుల్ శర్మ

3 లో



# రేగా జోరు ప్రత్యర్థుల్లో బేజారు

## గుంతలతో సెల్ఫీ కార్యక్రమం...

## ప్రభుత్వాన్ని ఎండగట్టే ప్రయత్నం



- అభివృద్ధి లోపాలను బహిర్గతం చేస్తూ కాంగ్రెస్ పై సూటి ప్రశ్నలు
- రోడ్లు నరకానికి మార్గాలుగా మారిన పట్టించుకోరా" అంటూ తీవ్ర విమర్శలు
- రహదారి బాగుచేయకపోతే బిటీపిఎస్ ముందు కూర్చుంటానని అల్టిమేటం
- డిఎంఎఫ్టీ లెక్క తేల్చాలి,ప్రజలకు చెప్పాలని ఆదేశం
- నవంబర్ 7 తర్వాత ఇసుక లారీలు ఒక్కటి కూడా రోడ్ మీద తిరగనివ్వమని హెచ్చరిక
- బి ఆర్ ఎస్ కార్యకర్తలకు నాయకులకు ప్రభుత్వం పై యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపు
- రేగా వార్నింగ్ కి దిగివచ్చిన అధికార యంత్రాంగం
- రోడ్ల కోసం రూ. 2.5 కోట్ల చెక్ ను కలెక్టర్ కు అందజేసిన బిటీపిఎస్ బిచ్చన్న
- కాంతరావు పిలుపుతో అలెర్ట్ అయిన కలెక్టర్
- అధికారులతో అత్యవసర సమావేశం
- డిజిటల్ క్యాంపెయినింగ్ లో హోరెత్తిన రేగ జోరు
- విమర్శకులు సైతం వావ్ అనేలా కార్యక్రమం
- రేగ దెబ్బకు సోషల్ మీడియా షేక్




**మణుగూరు,నవంబర్ 5,(డిడి9 వార్త)** భద్రాద్రి కొత్తగూడెం,ములుగు జిల్లాల్లో రోడ్లు నరక ప్రాయాలుగా మారాయి ఎంతమంది ప్రాణాలను హరింప జేసేయొ ఇక్కడ ప్రజలతో పాటు నాయకులు, ప్రజా ప్రతినిధులు,మరియు ఉన్నత స్థాయి అధికారులు అందరికీ తెలుసు. వీటి వలన అభివృద్ధి కుంటు పడింది,పచ్చని ప్రకృతి పాడయిపోతుందీ,రోడ్లు నరకప్రాయలుగా మారాయి అని తరచు రాయని వార్త పత్రిక లేదు చూపించని ఛానల్ లేదు ఇదంతా కేవలం ఇసుక అక్రమ రవాణా వలన జరిగిందనేది జగమెరిగిన సత్యం అయినా సరే వారి పై అధికారులు కానీ నాయకులు గాని స్పందించిన దాఖలాలు లేవు దీంతో రేగా కాంతారావు అధ్వానంగా ఉన్నా రహదారులపై తన పార్టీ క్యాడర్ ను సోషల్ మీడియా వేదికగా "గుంతలతో సెల్ఫీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తో పాటు సామాన్య ప్రజలు సైతం మద్దతు తెలిపారు. అదే అంటారు ఏదైనా ప్రజలు బాగా అవస్థలు పడుతున్న సమస్యలు పై స్పందిస్తే



వారు ఆ నాయకుడిని గుండెల్లో పెట్టుకుంటారు అట్లనే రేగా కాంతారావు ప్రజల మనసును గెలుచుకున్నాడు,అలాంటి సమస్యలు ఎప్పుడు కూడ వైరల్ అవుతాయి,అలాగే వారి వైపు నిజాయితీగా రేగ కాంతారావు నిల్చుండడంతో ఇప్పుడు టాక్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్ అయ్యాడు తను చేపట్టిన గుంతలతో సెల్ఫీ కార్యక్రమంలో ప్రభుత్వాన్ని ఎండగట్టే ప్రయత్నం చేసారు,అభివృద్ధి లోపాలను బహిర్గతం చేస్తూ కాంగ్రెస్ పై సూటి ప్రశ్నలు సంధించారు,రోడ్లు నరకానికి మార్గాలుగా మారిన పట్టించుకోరా" అంటూ ప్రభుత్వం,ప్రతినిధులు,అధికారుల పై తీవ్ర విమర్శలు గుప్పించారు ,రహదారి బాగుచేయకపోతే బిటీపిఎస్ ముందు కూర్చుంటానని అల్టిమేటం జారీ చేశారు. రోడ్లు మరమ్మత్తులు చేయించకుండా సమస్యలు పరిష్కరించకపోతే నవంబర్ 7 తర్వాత ఇసుక లారీలు ఒక్కటి కూడా రోడ్ మీద తిరగనివ్వబోమని ఇచ్చిన మాస్ వార్నింగ్ కాంతారావుని ప్రత్యేక ఆకర్షణగా నిలిపాయి అనే చెప్పాలి అంతటితో ఆగకుండా డిఎంఎఫ్టీ లెక్క తేల్చాలి,ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రజా సమస్యలు పట్టించుకున్నప్పుడు సహజంగానే తొందరగా వైరల్గా మారతారు అలాగే బి ఆర్ ఎస్ కార్యకర్తలకు నాయకులకు ప్రభుత్వం పై యుద్దానికి సిద్ధం కావాలని ఇచ్చిన పిలుపుతో రేగా అభిమానులు,బీ ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు సిద్ధం అయ్యారనే చెప్పాలి. రేగా ఇచ్చిన వార్నింగ్ కి అధికార యంత్రాంగం దిగివచ్చి రోడ్ల కోసం బిటీపిఎస్ యాజమాన్యం బిచ్చన్న రూ.2.5 కోట్ల చెక్ ను కలెక్టర్ కు అందజేసారు అంటే రేగా కార్యక్రమం ఎంతగా సక్సెస్ అయ్యిందో చెప్పన




క్కర్లేదు,కాంతరావు పిలుపు తో జిల్లా కలెక్టర్ అలెర్ట్ అయినట్లు తెలిసింది దీంతో కలెక్టర్ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించినట్లుగా సమాచారం,డిజిటల్ క్యాంపెయినింగ్ లో రేగ ట్రెండింగ్ లో నిలిచారు అందరికీ కనీస అవసరం అయిన రోడ్లు లేకపోవడం దాని పైన స్పందించడం వలన రేగా కు మంచి రెస్పాన్స్ వచ్చింది అంటున్నారు అంతేకాదు మొదట నుండి పోరాడే స్వభావం ఉన్న వ్యక్తి కావడం వలన ప్రతి విషయాన్ని లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే స్పందించడం లేదా పోరాడడం రేగా కి విద్యార్థి దశ నుండే అలవాటు అని తనని దగ్గరగా చూసిన వారు చెప్తున్నారు విమర్శకులు సైతం వావ్ అనేలా కార్యక్రమం విజయవంతం అయ్యింది అని,రేగ దెబ్బకు సోషల్ మీడియా షేక్ అయ్యిందని అభిమానులు చెబుతున్నారు అంతేకాదు ఆదివారం నాడు మణుగూరులో పార్టీ కార్యాలయం కోసం జరిగిన గొడవలో సైతం రేగ కాంతారావు ఏవైనా గొడవలు ఉంటే సామరస్యంగా మాట్లాడి తేల్చుకోవాలి ఇలా ఆఫీస్ మీదకి వెళ్లి ఫర్నిచర్ ధ్వంసం చేసి నిప్పటించడం కార్యకర్తలను కొట్టడం తప్పు బట్టాడు కార్యాలయం మీది అయితే ఆధారాలు చూపిస్తే ఇచ్చేవాళ్ళం అని రేగా ప్రదర్శించిన పెద్దరికం అందరినీ ఆకట్టుకుందని అంటున్నారు. అంతే కాదు రేగా ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు అన్ని ప్రాంతాలు తిరిగి సమస్యలు తెలుసుకునే వారని అందుకే అప్పుడు పట్టం కట్టారని అన్ని ప్రాంతాలపై రేగా కి పట్టు ఉండడం వలన సమస్య ని తొందరగా పరిష్కరించేవారని బంధువులు చెబుతున్నారు

# డిఎంఎఫ్‌టి నిధుల గోల్ మాల్

- వందల కోట్లు ఖమ్మం కు తరలించేశారు..
- మణుగూరు అభివృద్ధిని అటకెక్కించారు..
- 7వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే కార్యాలయాలు ముట్టడి..
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డీడీ9 వార్త**



ప్రజల సంక్షేమానికి, ఖనిజ వనరులు ఉన్న ప్రాంత అభివృద్ధికి కేటాయించ వలసిన నిధులను పక్కదోవ పట్టించి మణుగూరు అభివృద్ధిని అటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు. జిల్లాకు కేటాయించాల్సిన డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డిఎంఎఫ్‌టి) నిధులను వందల కోట్లు రూపాయలు ఖమ్మం జిల్లాకు మళ్లించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల మణుగూరు పరిసర ప్రాంతాల్లో రోడ్లు, నీటి సదుపాయాలు, ఆరోగ్య రంగ అభివృద్ధి పనులు నిలిచి పోయాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం నిర్మించాల్సిన రోడ్లు, డ్రైన్లు, మౌలిక సదుపాయాలన్నీ కుంటూ పడే పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ఓపెన్ కాస్ట్ వలన ఏర్పడే దుమ్ము, ధూళితో అనేక గ్రామాల ప్రజలు దుబ్బతిని బతుకుతున్నారని, వాటిని బాగు చేయాల్సిన నాయకులు ప్రశ్నించే వారి పై భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ ప్రాంత నిధులను జిల్లా మంత్రులు దోచుకుపోతుంటే ఎస్ బాస్ అంటూ తల ఊపరే తప్ప ఆయనను నమ్మి ఓట్లు వేసిన మణుగూరు ప్రాంత ప్రజల అభివృద్ధి ఏమిటని ఆలోచించకపోయాడంటే ఆయనకు నియోజకవర్గ ప్రజల పై ఎంతటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. జిల్లా వ్యాప్తంగా 7వ తేదీన ఎమ్మెల్యే కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు రేగా ప్రకటించారు. ప్రజల నిధులను మరొక జిల్లాకు తరలించడం అన్యాయం అని, ఈ దందా వెనుక ఉన్నవారి పై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.



**డిఎంఎఫ్టీ నిధుల ప్రత్యేక ఉద్దేశం..**

డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా భూగర్భ ఖనిజాలు తవ్వబడే ప్రాంతాల్లో ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధి. ఇది ఖనిజ సంపద తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో పర్యావరణం, ఆరోగ్యం, విద్య, రోడ్లు, నీటి సదుపాయాలు, ఉపాధి వంటి రంగాల్లో స్థానిక ప్రజల అభివృద్ధి చేయడం ఈ ట్రస్ట్ ప్రత్యేక ఉద్దేశం. ఖనిజాలను తవ్వే కంపెనీలు (సింగరేణి) తమ ఆదాయంలో ఒక శాతం (సాధారణంగా రాయల్టీ పన్ను లో భాగం) డిఎంఎఫ్టి ఖాతాలో చెల్లించాలి. ఈ నిధులు జిల్లా స్థాయి లోని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి. ఈ నిధులను ముఖ్యంగా గనుల ప్రభావిత గ్రామాల అభివృద్ధి కోసం, పర్యావరణ పరిరక్షణ, పునరావాసం, జీవనోపాధి కార్యక్రమాల కోసం ఉపయోగించవలసి ఉంటుంది. ఈ నిధులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ పర్యవేక్షిస్తుంది. కానీ అలా కాకుండా స్థానిక ఎమ్మెల్యే ఈ నిధులను మణుగూరు ప్రాంతానికి ఉపయోగించకుండా పాలేరు, మధిర వంటి ప్రాంతాలకు తరలించి ఉపయోగిస్తున్నారని రేగా కాంతారావు చేస్తున్న ప్రధాన ప్రధాన ఆరోపణ.

**ఈనెల 7వ తేదీన ఎమ్మెల్యే కార్యాలయాల ముట్టడి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఈనెల 7వ తేదీన అన్ని నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యే కార్యాలయాలను ముట్టడిస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రకటించారు. జిల్లాకు సంబంధించిన నిధులను దుర్వినియోగం చేస్తూ నియోజవర్గాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాదానాన్ని తప్పుదోవ పట్టిస్తూ అభివృద్ధి నిరోధకులుగా మారో మారుతున్నారని, నిరసనగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించడం జరుగుతుందని తెలిపారు. అన్ని నియోజకవర్గాలలో గులాబీ దళమంతా పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మీ పార్టీ లో నాయకుల మాటలు ఇంకా ఎన్ని రోజులు నమ్ముతారు..

- విరమచినేని రాజశేఖర్ సంబంధం లేని కేసు ఫైల్ చేశారని ఫైర్..
- సంబంధం లేనివారిని ఎంతమందిని ఈ కేసులో ఇరికించరో తమరే చెప్పాలని.. ప్రశ్నించిన రాజశేఖర్
- సూటిగా ప్రశ్నించిన విరమచినేని రాజశేఖర్ ..

**మణుగూరు / నవంబర్ 4 డి డి 9 ప్రతినిధి**



అయ్యా... రేగా కాంతారావు సారు మీ పార్టీ లో నాయకుల మాటలు ఇంకా ఎన్ని రోజులు నమ్ముతారు మీరు... బిఆర్ఎస్ కార్యాలయం పై దాడి చేశారని మీరు మీ పార్టీ నాయకులు కలిసి కొంతమంది పై మణుగూరు పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టినారు. దాంట్లో మీకు, మీ నాయకులకు నచ్చని వారి పేర్లు ఉన్నాయి. వారు అక్కడ లేకపోయినా మీ పార్టీ చోటా నాయకులు చెప్పిన విధంగా ఆ విషయం లో సంబంధం లేని వారిని ఆ కేసు లో ఇరికించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మిమ్ములను అడుగుతున్నాను, ఇంకా మీరు మీ పార్టీ నాయకులను గుడ్డిగా నమ్మితే ఎలా సార్. (21102025 మంగళవారం) నాడు మా నెల్లిపాక పంచాయితీ లోని నెల్లిపాక గ్రామం లో జర్నలిస్ట్ రాధాకృష్ణ వాళ్ళ అమ్మ గారు మరణించడం జరిగింది. నేను ఆ రోజు02112025 ఆదివారం రోజున దశ దిన కర్మలు జర్నలిస్ట్ రాధాకృష్ణ వాళ్ళ ఇంటిదగ్గర ఉన్నాను. అలా నేను నెల్లిపాక బంజర లో ఉన్న సరే నాపై పార్టీ ఆఫీస్ దగ్ధం కేసులో నా పేరు ఎలా రాసారని సూటిగా మిమ్మలను ప్రశ్నిస్తున్నాను. మీ పార్టీ నాయకులు ఇంకా నాకులాంటి వారు, సంబంధం లేనివారిని ఎంతమందిని ఈ కేసులో ఇరికించరో తమరే చెప్పాలని ఈ సందర్బంగా మిమ్ములను కోరుతున్నాను...

## సామాజిక సమీకరణ దిశగా బీఎస్పీ అడుగులు



- బోధన్‌లో బీఎస్పీ లోకి 30 మంది చేరిక

**నిజామాబాద్ జిల్లా బోధన్, నవంబర్ 04 (డిడి9 వార్త) : :**

బోధన్ పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి భారీగా బలం చేకూరింది. బోధన్ పట్టణ అధ్యక్షులు షేక్ మహ్మద్ ఆధ్వర్యంలో, స్థానిక ఆటో యూనియన్అధ్యక్షులు వికార్ తో పాటు వివిధ వార్డులకు చెందిన మైనారిటీ, బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన సుమారు 30 మంది నాయకులు మంగళవారం బీఎస్పీ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల హక్కుల కోసం బీఎస్పీ నిరంతరం చేస్తున్న పోరాటం, కార్యక్రమాల పట్ల ఆకర్షితులమై తాము పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి బీఎస్పీ రాష్ట్ర నాయకుడు నీరడి ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు సింగడే పాండు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్, బోధన్ అసెంబ్లీ అధ్యక్షులు దాడి రమేష్, ఇంచార్జ నీరడి రవి, బాన్స్వాడ అసెంబ్లీ ఇంచార్జి శ్యామ్, సాలూర అధ్యక్షులు జ్ఞానేశ్వర్, సీనియర్ నేతలు బాగారే గంగాధర్, సుభాష్, గౌతమ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# శాఖల వారీగా నివేదికలు తయారు చేయాలి

- శాఖల వారీగా నివేదికలు తయారు చేయాలి

**భూపాలపల్లి నవంబర్ 4 (డిడి9 వార్త)**



ప్రభుత్వ పథకాల అమలు, పరిపాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సంక్షేమ పథకాల అమలు పరిశీలనకు ట్రైనీ ఐఎఎస్ అధికారుల బృందం జిల్లా పర్యటనకు వస్తున్నందున శాఖల వారిగా సమగ్ర నివేదికలు తయారు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ట్రైని అధికారుల పర్యటన సందర్భంగా మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, విద్య, మిషన్ భగీరథ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రైనీ అధికారులు విద్యా, వైద్య, అంగన్ వాడి కేంద్రాలు, స్వయం సహాయక సంఘాలు నిర్వహణ, నర్సరీలు, డంపింగ్ యార్డులు ,మిషన్ భగీరథ వంటి పథకాల అమలుపై వివరాలు అందించాలని ఆదేశించారు. పలిమెల మండలం లెంకల గడ్డ, మహా ముత్తారం మండలం ములుగుపెల్లి లో పంచాయతిలలో పర్యటన ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రణాళిక లు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే గ్రామాలలో బస చేయాల్సి ఉంటుందని ప్రాథమిక పాఠశాలలో బస, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు ముందస్తుగా మండలంలో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అధికారుల పర్యటనకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు చేయాలని తెలిపారు. రవాణా పర్యవేక్షణ కు లైజనింగ్ అధికారులను నియమించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, సంక్షేమ అధికారిని మల్లేశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, సీడీపీఓ తదితరులు పాల్గొన్నారు

# బాలల సదనాన్ని పరిశీలించిన మెజిస్ట్రేట్



**మణుగూరు, నవంబర్ 4, డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం బాలల సదనాన్ని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సదన పరిసరాలను పరిశీలించిన ఆయన చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు. సదనంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సౌకర్యాల లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఆనందంగా, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, మణుగూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు రవికుమార్, విజయరావు, పద్మావతి, పోషం భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలి

- **-టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు. బడుగు రాజు**

**ఏటూరునాగారం నవంబర్ 4( డి డి 9 వార్త )**



రాష్ట్రం ప్రభుత్వం పీ ఆర్ సీ నివేదికను స్వికరించి అమలు చెయ్యాలని తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ ఏటూరునాగారం మండల అధ్యక్షుడు బడుగు రాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదురు చూస్తున్న రెండవ వేతన సవరణ కమిషన్ నివేదికను ప్రభుత్వం తక్షణమే స్వికరించి కొత్త వేతనాలు ప్రకటించి అమలు చెయ్యాలన్నారు. ఎన్. శివ శంకరన్ ఆధ్వర్యంలో వేసిన రెండో పీఆర్ సీ కమిటీ గడవు ముగిసిన నివేదికను ప్రభుత్వం స్వికరించక పోవడం వలన ఉద్యోగ వర్గాలలో తీవ్ర అసంతృప్తి నెలకొంది అన్నారు. ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా, ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకోని, సముచితమైన పిట్ మెంట్ ను వెంటనే ప్రకటించాలన్నారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న కరువు భత్యాలను తక్షణమే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.వీటితో పాటు పదవి విరమణ చేసిన పెన్షనర్లకు రావాల్సిన అన్ని బకాయిలను తక్షణమే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యోగులు, ఉపాధ్యాయులను సమీకరించి, పెన్షనర్లు కలిసి ఆందోళన కార్యక్రమాలు చెయ్యడానికి సిద్ధం అవుతారు అన్నారు.

# జీన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి

- **రైతులు బంద్‌లో ఎవరూ పాల్గొనరాదు**
- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 4, డిడి9 వార్త**




జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు జిల్లాలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, పత్తి కొనుగోలు, ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు పత్తి తేమ శాతం 12% మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులలో పత్తి ఆరబెట్టడానికి తగిన సౌకర్యాలు కల్పించి, పత్తి తడివేయకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు. రైతులు సమయానికి పత్తిని మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మిల్లులు నిరాటంకంగా కొనుగోలు చేయడం ద్వారా జిల్లా వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ సజావుగా కొనసాగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, సిసిఐ బయ్యర్లు, జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంట చేతికి అందే సమయంలో భారీ వర్షాలు

భారీ వర్షా లకు పంట పొలాలు నాశనం కావడంతో రైతులు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు. పంట చేతికి అందే సమయానికే వర్షా లు కారణమై, వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు తీవ్ర నష్టం కలిగిందని. పంట పొలాలు నీటమునిగిపోవడం, పంటలు పూడకపోవడం, దిగుబడులు తీవ్రంగా తగ్గడం వల్ల రైతన్నలు తీవ్ర ఆర్థిక సమస్యలకు లోనవుతున్నాని ఆవేదన..

- **పంట పొలాలు నీట మునిగిపోవడం, కుదేలవుతున్న రైతులు.**
- **-ప్రభుత్వ నష్టపరిహారం, మద్దతు ధరల కోసం రైతులు నిరీక్షణలో.**
- **వ్యవసాయ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని రైతుల డిమాండ్,..**

**మణుగూరు / నవంబర్ 5 డి డి 9 ప్రతినిధి**

కరకగూడెం, గుండాల , అల్లపల్లి, మండలలో పంటలు చేతికి అందిన దశలో కురిసిన భారీ వర్షాలు రైతన్నల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. వరుణుడి ఆగ్రహంతో పంట పొలాలు నీటమునిగి నాశనం కావడంతో రైతన్న లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కురుకుపోతున్నామని. ముఖ్యంగా మిర్చి, పత్తి, వరి పంటలు విస్తారంగా దెబ్బతిన్నాయని , వరి మొక్క వచ్చి దెబ్బతిన్నది రంగు మారిందని రైతన్నలు ఆవేదన పంటలు కాపాడాలనే ఆశతో రాత్రింబవళ్లు కష్టపడి సాగు చేసిన రైతులు ఇప్పుడు చేతులెత్తేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కార్మికుల ఖర్చులు మొత్తం పెట్టుబడులు పెట్టి వృథా అయ్యాయని బాధతో చెబుతున్నారు. పంట చేతికి వచ్చే సమయానికే ప్రకృతి విరుచుకుపడటంతో రైతుల కుటుంబాలు కుదేలయ్యాయి. అప్పుల భారంతో వారు నిరాశలో మునిగిపోయి ఉన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ప్రకటించి పంట నష్టానికి తగిన సహాయం అందించాలని, రుణ మాఫీ చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు...



# రైతుల పాలిట దైవం కాంగ్రెస్ ప్రభుత్వం!



- **రైతన్నలను కంటికి రెప్పలా కాపాడుతున్న రేవంత్ సర్కార్**
- **రైతు సంక్షేమం కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):**

రైతుల పాలిట దైవం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మనాలి ఠాకూర్ అన్నారు. మంగళవారం ఆమె పాలకుర్తి మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతులతో మమేకమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె — రైతులకు సాగు పెట్టుబడి సాయం అందించడం, పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడం ద్వారా ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని" అన్నారు. గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూసంబంధ సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించడం ద్వారా రైతులకు న్యాయం జరిగిందని తెలిపారు. అన్నదాతల అభ్యున్నతికి, సంక్షేమం కోసం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని మనాలి ఠాకూర్ ప్రశంసించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రాజ్ ఠాకూర్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన కృషి వల్లనే రైతుల్లో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. రైతన్నలను కంటికి రెప్పలా కాపాడటం కాంగ్రెస్ ప్రభుత్వ ధర్మం, అని మనాలి ఠాకూర్ అన్నారు.

# అలసత్వం వహిస్తే వేతనాల్లో కోత

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి నవంబర్ 4( డి డి 9 వార్త )**



పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో అలసత్వం వహించేవారి వేతనాల్లో కోత విధించాలని జిల్లా ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులకు కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్, సాధారణ వార్డులు, ఐసీయూ వార్డులు, రోగులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, ఓపి సేవలు, సహాయక కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అన్ని విభాగాల ప్రధాన వైద్యులతో సమావేశం నిర్వహించారు. సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని అయన ఆదేశించారు. ప్రతి రోజు రోగులకు వేస్తున్న బెడ్‌షీట్లను మార్చాలని సూచించారు. రోగులకు అందించే ఆహారానికి స్పష్టమైన మెనూ ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య సేవలపై రోగులు అభిప్రాయాలు చెప్పేందుకు ఫిర్యాదు బాక్స్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం వార్డుల్లో పర్యటించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగుల దగ్గరకు వెళ్లి వైద్య సేవలపై స్పందనను అడిగి తెలుసుకున్నారు. రక్షణ చర్యల్లో బాగంగా ఫైర్ ఎస్టింగ్విషర్‌ల గడువు ముగిసినట్లు గుర్తించిన కలెక్టర్, ఇప్పటి వరకు ధృవీకరణ ఎందుకు తీసుకోలేదని పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడం కోసం జిల్లా వైద్య శాఖ ఆధీనంలో ఖాళీగా ఉన్న భవనాన్ని వినియోగించాలని సూచించారు. ప్రతి రోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోజుకు దాదాపు వెయ్యి మందికిపైగా వైద్యసేవలు అందుకుంటున్నారని పర్యవేక్షకులు డా. రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రసూతి విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రతి నెల 160-180 ప్రసవాలు జరుగుతున్నాయని వైద్యులు తెలిపారు. అందులో సాధారణ ప్రసవాలు, సిజేరియన్‌ల వివరాలు, ప్రమాదకర కేసులను ఎక్కడికి రిఫర్ చేస్తున్నారన్న అంశాలను కూడా కలెక్టర్ వివరంగా ఆరా తీశారు.డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ ఉపయోగించటం లేదని గుర్తించి, లీకేజీల కారణంగా వినియోగం ఆగిపోయిందని వైద్యులు వివరిగా తెలియజేయగా, వెంటనే మరమ్మతులు చేసి సేవల్లోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, రోగుల భద్రత, నాణ్యమైన వైద్యసేవలు నిర్దేశిత విధానంలో అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయన వెంట ఆర్ఎం ఓ దివ్య అని విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

- **నిర్లక్ష్యం కొనసాగితే కలెక్టరేట్ ను ముట్టడిస్తాం**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**నవంబర్ 04 , హుజురాబాద్. (డీడీ 9, వార్త)**

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో ఐకెపి, ప్యాక్స్, డీసీఎంఎస్, హాకా సంస్థల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించి కొనుగోళ్ళు వేగవంతం చేయకపోవడం మూలంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

మంగళవారం రోజున సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ మార్కెట్ యార్డు లోని వడ్ల కొనుగోలు సెంటర్ ను సందర్శించి, కొనుగోళ్ల తీరు పరిశీలించారు. ఒకవైపు మూంతా తుఫాన్ రైతులను తీవ్ర నష్టాలపాలు చేస్తే, కొద్దో గొప్పో చేతికి వచ్చిన పంట అమ్ముకుందామని వస్తే సెంటర్ నిర్వాహకులు అనేక కొర్రీలు పెడుతూ కొనుగోలు చేయడం లేదని, పక్షం రోజులుగా మార్కెట్ లోనే ధాన్యం కాపలా ఉంటున్నారు. తేమ పేరుతో కాటాలు వేయకపోవడం మూలంగా అకాల వర్షాలతో ధాన్యాన్ని ఆరబోస్తూ కుప్పలు పోస్తూ ప్రతినిత్యం ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు వేగవంతం చేయకపోవడం శోచనీయమన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పినప్పటికీ ఆచరణలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. తేమశాతం సాకుతో కొనుగోళ్లను నెమ్మదిగా చేస్తున్నారని,

**మార్కెట్లో రైతులకు కనీస సౌకర్యాలు లేవన్నారు.**

టార్పాలిన్లు, మంచినీటి సౌకర్యం, లేక రైతులు నానా అగచాట్లు పడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ను, మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.



**ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి**

మొంతా తుఫాన్ మూలంగా తీవ్రంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా 30 వేల ఎకరాలకు పైగా పంటనేల పాల అయిందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలు త్వరిత గతిన పూర్తి చేసి ఎకరానికి 50వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్, సైదాపూర్ మండల కార్యదర్శి గుండేటి వాసుదేవ్, నాయకులు కదిరె రమేష్, ఎండి హుస్సేన్, రాజయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిలక రమాదేవి మృతదేహానికి నివాళులర్పించిన ఆర్.ఎం.పిల సంఘం

**బోనకల్,నవంబర్4,(డిడి9 వార్త):**

మండల పరిధిలోపరిధిలో జానకిపురం గ్రామానికి చెందిన చిలక లక్ష్మణ్ ఆర్.ఎం.పి డాక్టర్ భార్య చిలక రమాదేవి అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు బోనకల్ మండల అధ్యక్షులు యంగల గౌతం కార్యదర్శి బాలు నివాళులు అర్పించారు.వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సంతాపం తెలిపిన వారిలో,కొంగర గోపి,గణపతి,నజీరు,వెంకటేశ్వర్లు, రామన్, వెంకటకృష్ణ, సురేష్, కర్ణం, తదితరులు ఉన్నారు.



## లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు

- **మధిర ఫ్లైఓవర్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదం**

**మధిర,నవంబర్4,(డిడి9 వార్త):**



మధిర ఫ్లైఓవర్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం జరిగింది,బైక్ పై వెళ్తున్న రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ నంబూరు రామారావును ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామారావు తీవ్రంగా గాయపడి అతని రెండు కాళ్లు విరిగాయి. స్థానికులు అక్కడకు చేరుకొని హుటాహుటిన అంబులెన్స్‌కు సమాచారం అందించి హాస్పిటల్ కు తరలించారు,సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## మణుగూరు పోలీస్ డివిజన్ పరిధిలో గల ప్రజలకు చూసణ..

- **--సోషల్ మీడియాలో వివిధ రకాలుగా రెచ్చగొట్టే విధంగా పోస్టు పెట్టిన వారిపై చట్ట పరమైన కేసులు నమోదు..**

**మణుగూరు / అక్టోబర్ 5. (డి డి 9 వార్త)**

మణుగూరు మండల ప్రజలకు పార్టీ నాయకులకు,పార్టీ సభ్యులకు కార్యకర్తలకు తెలియజేయునది ఏమనగా గత రెండు రోజుల క్రితం మణుగూరులో పార్టీ ఆఫీసు విషయమై రెండు పార్టీల మధ్య జరిగిన గొడవ విషయమై కొంతమంది వ్యక్తులు పార్టీ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో వివిధ రకాలుగా రెచ్చగొట్టే విధంగా పోస్టు పెడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. అందువల్ల ఈరోజు నుండి ఇట్టి విషయమై ఎవరైనా సోషల్ మీడియాలో వీడియోల రూపంలో గానీ పోస్టుల రూపంలో గానీ రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టిన వారిపై చట్ట పరమైన కేసులు నమోదు చేయబడతాయి.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పేషంట్ కేర్ బెడ్ విరాళం

**బోనకల్,నవంబర్ 4,(డిడి9 వార్త):**

మండల పరిధిలో రామాపురం గ్రామానికి చెందిన గుడిపూడి వెంకటేశ్వర్లు,గుడిపూడి రామకృష్ణ ఆయన తల్లిదండ్రులు గుడిపూడి వీరభద్రయ్య రాములమ్మల జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పేషంట్ కేర్ బెడ్ ను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి ఆసుపత్రి సిబ్బంది సమక్షంలో విరాళంగా అందజేశారు,ఆసుపత్రికి రోగుల సంక్షేమం కోసం పేషంట్ కేర్ బెడ్ ను అందజేసిన గుడిపూడి వెంకటేశ్వర్లు,

గుడిపూడి రామకృష్ణలను డాక్టర్ స్రవంతి అభినందించారు.



# నేడు కార్తీక పౌర్ణమి



- ఆలయం ముస్తబు వేలదిగా తరలి రానున్న భక్తులు
- దక్షిణ శైవక్షేత్రం.. కాళేశ్వరం
- త్రివేణి సంగమంలో భక్తులు పూణ్య స్నానలు ఆచరించ నున్నురు.
- కార్తిక శోభితం... కాళేశ్వరం మహిమాన్వితం... శ్రీ కాళేశ్వరం...

**కాళేశ్వరం నవంబర్ (డి డి 9 వార్త)**



'కార్తీక సమో మాసః దేవతారాధనకు అత్యంత ప్రీతిపాత్రమైన ప్రాధాన్యత ఉన్న మాసం కార్తీక మాసం. ఏడాదిలో దేవతారాధనకు అనువైన కాలం. ఈ నెల శివ కేశవులిద్దరికీ ప్రీతి. ఈ మాసంలో ఆచరించే పూజలకు విశేష ఫలం సిద్ధిస్తుందని వేదాలు, పురాణాలు చెబుతున్నాయి. కార్తీక స్నానం, దీపారాధన, జపం, శివాభిషేకం, పూజ, వ్రతం, ఉపవాసం పాటిస్తే సకల శుభాలు కలుగుతాయి. దక్షిణ భారతంలో పరమ పవిత్ర దేవస్థానంగా, త్రిళింగ క్షేత్రాలలో నొకటిగా మహిమాన్వితంగా శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి దేవస్థానం ప్రసిద్ధి. మహా దివ్యక్షేత్రంగా... భక్తులకు కొంగు బంగారంగా ఈ దేవస్థానం కీర్తి, దక్షిణ భారతదేశంలో, అందునా ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా ఒక్క కాళేశ్వరంలోనే ఒకే పానవట్టంపై రెండు శివ లింగాలు దర్శనమిస్తుంటాయి. ఇంకా మూడు నదుల కలయికతో ఏర్పడిన త్రివేణి సంగమ తీరాన వెలిసిన పుణ్యక్షేత్రం ఇది. కాళేశ్వరంను దర్శించుకుంటే సర్వ పాపములు తొలగిపోతాయని ఇక్కడ ప్రతీతి.ార్తీక పౌర్ణమి రోజున శివ అష్టోత్తరము, లింగాష్టకం వంటి పారాయణ అష్టోత్తరాలను పఠించడం వల్ల పాపాలు తొలగిపోతాయని విశ్వాసం... ీపారాధనకు మట్టి ప్రమిదలు, 1008 వత్తులు తీసుకోవాలి. నక్షత్రహారతికి ఆవునేతిని దీపారాధనకు నువ్వుల నూనె వాడాలి. నుదుట విభూతి ధరించి, ఓం నమః శివాయ అనే మంత్రాన్ని 108 మార్లు జపించాలి. జపమునకు రుద్రాక్ష మాల వాడాలి. పూజచేసేటప్పుడు పడమర వైపు కూర్చోవాలని పండితులు చెబుతున్నారు. ఆలయాల్లో మహానాస్యక పూర్వక రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహించడం ద్వారా అనుకున్న కార్యలు దిగ్విజమవుతాయి. అదే విధంగా శివ పంచాక్షరి స్తోత్రము, శివ సహస్రనామము శివ పురాణములను పారయణం చేసినట్లైతే అష్టశ్వర్యాలు చేకూరుతాయి.. కార్తిక పౌర్ణమి రోజున శివాలయాలకు వెళ్లి దర్శించుకుంటే పుణ్యఫలములు ప్రాప్తిస్తాయి.....



**కార్తీక స్నానం..**

కార్తీకేహం కరిష్యామి ప్రాతః స్నానం జనార్ధనః
ప్రీత్యర్థం తన దేవేశ దామోదర మయాసహా

ఈ మంత్రం చెప్పి తెల్లవారు జామున నదిలో, చెరువు, బావి, జలధార వద్ద తీర్థ స్నానం చేయడం వల్ల దోషాలు తొలగిపోతాయి.

**భక్త జన సంద్రంగా ఆలయాలు....**

ఈ కార్తీక పౌర్ణమి రోజునలో పవిత్ర దేవాలయాలు భక్తి జన సంద్రంగా మారనున్నాయి. త్రిళింగ క్షేత్రాలలో నొకటిగా ప్రసిద్ధి గాంచిన దండకారణ్య శైవ క్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకొని పూజిస్తే సకల శుభాలు కలగనున్నాయి. పరమ పవిత్రమైన త్రివేణి సంగమంలోని గోదావరి నదిలో కార్తీక స్నానం ఆచరించిన తరువాత శివుడిని పూజించుకుంటే దోషాలు తొలగిపోయి ఐశ్వర్యం సిద్ధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. దీపారాధన ఇలా కార్తీక పౌర్ణమి రోజు తలా స్నానం తచేసీ పూజలు నిర్వహించుకోని ఉపవాసం ఉండి సాయం వేళలలో అవు నెయ్యి లేదా నువ్వుల నూనెత దీపాలను వెలిగింపచాలి. కార్తిక పౌర్ణమి రోజున దీపానికి ఇంత విశిష్టత ఉంది. కాబట్టి అలాంటి దీపాన్ని దానం చేస్తే మరింత మంచిదని చెబుతున్నారు. అందుకోసం బియ్యపు పిండి లేదా గోధుమ తో చేసిన దీపాన్ని వెలిగించి దానం చేస్తుంటరు స్థోమత ఉన్నవారు వెండి ప్రమిత లను సైతం దీపదానం చేస్తారు. మట్టితో చేసిన ప్రమితలను దానం ఇవ్వడం అంత శుభ శూచికం కాదు.కాబట్టి పిండితో చేసిన దీపాలను దానం చేయమని అర్చకులు సూచిస్తున్నారు.





# ప్రమాదాలకు నిలయం జాతీయ రహదారి

- మంత్రి మా రోడ్డుని బాగు చేయించండి
- తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రజల విజ్ఞప్తి

**తిరుమలాయపాలెం, నవంబర్ 4, (డిడి9 వార్త)**



జాతీయ రహదారుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా తిరుమలాయ పాలెం ఖమ్మం వరంగల్ ప్రధాన జాతీయ రహదారి ఇప్పుడు ప్రమాదాలకు నిలయంగా మారింది. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం నుండి వరంగల్ ప్రధాన జాతీయ రహదారి చింతపల్లి నుండి ఉన్నటువంటి జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని, అకాల వర్షాలతో రోడ్డు గుంతల మయంగా మారిందని వాపోతున్నారు. వరంగల్ నుండి వస్తున్నటు వంటి భారీ వాహనాల కారణంగా పూర్తిగా రహదారి ధ్వంసమైందని, నిత్యం ప్రమాదాల బారిన ప్రజలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణం చేయడం అంటే ప్రయాణికులకు నరకయాతనగా మారిందని, వర్షాలతో మరింత దెబ్బతిన కంకర బయటికి తేలే విధంగా దర్శనమిస్తూ లోతైన గుంతలు వాహనదారుల ప్రాణాలకు యమపాశంగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు వందల వాహనాలు ఈ మార్గంలో సంచరిస్తుండగా ఎప్పుడెప్పుడు ప్రమాదం జరుగుతుందని భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గమ్యస్థానాలకు చేరే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికే కొన్ని చోట్ల ద్విచక్ర వాహనాల ప్రమాదాలు జరిగి గాయాల పాలైన వారు, ప్రాణాలు పోగొట్టుకున్న వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది. కుటుంబాలకు పెద్ద దిక్కులు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్న కుటుంబాలు కూడా ఉన్నాయి. స్థానికులు చెబుతున్నారు ఏటా కోట్ల రూపాయల నిధులు ఖర్చవుతున్న రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదని చెప్పుకొస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పిండిప్రోలు ప్రజలు విజ్ఞప్తులను స్వీకరించి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని, సమస్య పరిష్కారం చూపాలని మంత్రిని మనవి చేస్తున్నామని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రజలు ఆశిస్తున్నది ఒకటే రహదారి సరిగ్గా ఉంటేనే ప్రాణాలు కాపాడుతాయి జాతీయ రహదారి పేరుకే కాదు నాణ్యతతో ఉండాలని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామస్తులు చామకూరి సునీల్ చిట్టి, పాలవాయి వెంకన్న ,షేక్ నాగుల మీరా, కట్టోజు ఉపేందర్ మహిళలు ప్రజలు కోరుతున్నారు.

# రెచ్చగొట్టే సందేశాలు పెడితే చర్యలు తప్పవు : ఎస్డిపిఓ

మణుగూరు, నవంబర్ 3, డిడి9 వార్త




సోషల్ మీడియా వేదికగా ఆదివారం జరిగిన ఘటన పై మణుగూరు మండల ప్రజలకు పార్టీ నాయకులకు, పార్టీ సభ్యులకు కార్యకర్తలు ప్రజలను రెచ్చగొట్టే విధంగా సందేశాలు పెడితే కట్టిన చర్యలు తీసుకుంటామని ఎస్డిపిఓ రవీందర్ రెడ్డి హెచ్చరించారు. గత రెండు రోజుల క్రితం మణుగూరులో పార్టీ ఆఫీసు విషయమై రెండు పార్టీల మధ్య జరిగిన గొడవ విషయమై కొంతమంది వ్యక్తులు పార్టీ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో వివిధ రకాలుగా రెచ్చగొట్టే విధంగా సందేశాలు పెడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నందున మంగళవారం నుండి ఇట్టి విషయమై ఎవరైనా సోషల్ మీడియాలో వీడియోల రూపంలో గానీ, పోస్టుల రూపంలో గానీ రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టిన వారిపై చట్ట పరమైన కేసులు నమోదు చేయబడతాయని ఆయన ప్రకటనలో తెలిపారు.

# కనీస సౌకర్యాలు లేక మూతపడిన కమ్యూనిటీ హాల్

- సింగరేణి అధికారులు సందర్శన – మినీ బ్యాంకెట్ హాల్‌గా రూపాంతరం చెందించాలని డిమాండ్




పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):

సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని ఓసీపీ-5 ప్రభావిత ప్రాంతం 33వ డివిజన్ అభివృద్ధి లోపంతో అణగారిపోతోందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తన విజ్ఞప్తికి స్పందించిన జీఎం లలిత్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఎస్.ఓ. టు జీఎం చంద్రశేఖర్, సివిల్ డిజీఎం వరప్రసాద్, ఎస్.ఎస్.ఓ. సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి తదితర అధికారులు, సూపర్వైజర్లు, ఇంజనీర్లు కలిసి 33వ డివిజన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మద్దెల దినేష్ మాట్లాడుతూ... సెక్టర్-2 కమ్యూనిటీ హాల్ కనీస సౌకర్యాలు లేక ఏళ్లుగా మూతపడింది. కార్మిక కుటుంబాలు శుభకార్యాలు చేసుకోవడానికి కూడా సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి దీనిని మినీ బ్యాంకెట్ హాల్‌గా రూపాంతరం చేయాలి. ఇది కార్మిక కుటుంబాలకు ఉపయోగపడటమే కాక సింగరేణికి ఆదాయం తీసుకువస్తుంది," అన్నారు. కమ్యూనిటీ హాల్ ఎదురుగా ఏళ్లుగా ఖాళీగా ఉన్న స్థలం అడవిలా మారిపోయి పాములు, చీమలు ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని దినేష్ పేర్కొన్నారు. అందువల్ల ఆ స్థలంలో కార్మిక కుటుంబాల కోసం పార్క్, ఓపెన్ జిమ్ నిర్మించాలంటూ అధికారులను కోరారు. డివిజన్‌లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, నూతన రోడ్ల నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. సింగరేణి అధికారులు సానుకూలంగా స్పందించి జీఎం గారితో చర్చించి త్వరలో ప్రజలకు అనుకూలంగా పనులు చేపడతాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ఎర్రల రాజయ్య, శ్రీనివాస్, ఉదయ్, స్థానిక పెద్దమనుషులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊరును సర్వనాశనం చేస్తావా..!






- ప్రణాళిక లేని అభివృద్ధి ఎవరికోసం..?
- రామగుండంలో ప్రజాస్వామ్యం చచ్చిపోతుంది
- బూతు పురాణం పోలీసులపై చర్యలు తీసుకోవాలి — బీఆర్ఎస్ నాయకులు కౌశిక్ హరి

పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):

ఊరును సర్వనాశనం చేస్తావా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్!" అంటూ బీఆర్ఎస్ నాయకుడు కౌశిక్ హరి గట్టిగా విరుచుకుపడ్డారు. మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా పరిసరాల్లో జరుగుతున్న కూల్చివేతల ప్రాంతాన్ని పరిశీలించి మీడియాతో మాట్లాడారు. ప్రజల ఇళ్లను కూల్చివేస్తూ "ప్రణాళిక లేని అభివృద్ధి ఎవరికోసం?" అని ప్రశ్నించారు. రోడ్డు వెడల్పు ఎన్ని మీటర్లు ఉండాలి? సెట్‌బ్యాక్ ఎంత ఉండాలి? ఎవరు నిర్ణయిస్తారు? ప్రజల ఇళ్లను నాశనం చేస్తూ అభివృద్ధి అంటూ మోసం చేస్తున్నారు! అని హరి మండిపడ్డారు.

**ప్రజాస్వామ్యం చచ్చిపోతుంది..!**

రామగుండంలో ప్రజాస్వామ్యం చచ్చిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల విన్నపాలను పరిగణనలోకి తీసుకోకుండా అధికార దుర్వినియోగం కొనసాగుతోందని తీవ్రంగా విమర్శించారు. "ప్రజా పాలన అంటూనే ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నారు. ఇది రేవంత్ సర్కార్ మోడల్ పాలనా?" అని ఆయన ప్రశ్నించారు.

**బూతు పురాణం పోలీసులపై చర్యలు తీసుకోవాలి"**

బూతులు తిడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్న అంతర్గాం ఎస్ఐ, గోదావరిఖని సిఐలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ప్రజలతో అహంకారంగా మాట్లాడే బూతు పురాణం పోలీసులైతే యూనిఫాం తీసేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలి!" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**"సామాన్యుడు ప్రశ్నిస్తే కేసులా?"**

ప్రజలు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే వారిపై బెదిరింపులు, కేసులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ప్రజల తీర్పే రాజ్ ఠాకూర్‌కు గుణపాఠం చెబుతుంది! అని కౌశిక్ హరి హితవు పలికారు.

# బోధన్‌లోనే ఈఎస్ఐ సేవలు అందించాలి : టీయూసీఐ డిమాండ్

నిజామాబాద్ జిల్లా బోధన్, నవంబర్ 04(డిడి9 వార్త) :

బోధన్ పట్టణంలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసి, స్థానికంగానే వైద్య సేవలు అందించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్ డిమాండ్ చేశారు. టీయూసీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిజామాబాద్ నుండి వచ్చిన ఈఎస్ఐ మేనేజర్ సురేందర్కు కార్మికుల ప్రతినిధులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా టీయూసీఐ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్ మాట్లాడుతూ...బోధన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న 166 మంది కార్మికులకు ప్రతి నెలా వారి వేతనం నుండి ₹1,000 నుండి ₹1,500 వరకు ఈఎస్ఐ కట్ అవుతోందని తెలిపారు. ఈఎస్ఐ పేరిట డబ్బులు కట్ అవుతున్నప్పటికీ, ఈ కార్మికులు వైద్యం కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వరం వద్ద ఉన్న ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోందని, ప్రయాణ భారం, దూరం కారణంగా అనారోగ్యంతో ఉన్నప్పుడు అక్కడికి వెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు అనారోగ్యాలకు గురైనప్పుడు సొంత డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని, ఈఎస్ఐకి కట్ అవుతున్న డబ్బులు వృధా అవుతున్నాయని మల్లేష్ పేర్కొన్నారు. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బోధన్ పట్టణంలోనే తక్షణమే ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ జవాన్ గోపి, ఆఫీసు ఉద్యోగి శివ, యం. గంగాధర్, ఎం. లాలయ్య, ఎస్. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు ని పరామర్శించిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ జాతీయ

- మాలమహానాడు ప్రధాన కార్యదర్శి బైరి రమేష్
- రాష్ట్రపొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య,

మంగపేట, అక్టోబర్ 04డీడీ 9వార్త

గత కొద్ది రోజుల క్రితం మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నాన్న తన్నీరు సత్యనారాయణ రావు మరణించగా హరీష్ రావు ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి సత్యనారాయణ రావు ఆత్మ శాంతించాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు, పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమళ్ళ సమ్మయ్య, గ్రేటర్ అధ్యక్షులు అల్లిబిల్లి మహేందర్, అజయ్,మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ, వరంగల్ యూత్ అధ్యక్షులు ఉసిల్ల ఉదయ్,పాలకుర్తి ఇన్చార్జీ ఎన్నమళ్ళ రాకేష్, కారం ప్రశాంత్, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి కాల్వ నరేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# రత్నాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

- **పేదవారి కోసం ఉచిత నేత్ర చికిత్స**
- **లయన్స్ క్లబ్ మీడియా ఇంచార్జి పీవీ రావు**

**పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):**

పేద మరియు అవసరమైన ప్రజలకు ఉచిత నేత్ర సేవలను అందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతోంది. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ మీడియా ఇంచార్జి, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు మరియు క్లబ్ కోశాధికారి కొప్పుల శ్రీపాద రావు సహకారంతో ఈ నెల 6వ తేదీ గురువారం, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, రత్నపూర్ గ్రామ పంచాయతీ భవనం వద్ద నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి తెలిపారు. కంటి చూపులో లోపాలున్న వారికి నిపుణులైన



నేత్ర వైద్యులచే పరీక్షలు చేయబడతాయి. మోతే బిందు (కంటిలో శుక్లాలు) ఉన్న వారిని గుర్తించి, ఆపరేషన్ అవసరమైతే వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలిస్తారు. ఆసుపత్రికి వెళ్లే వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించబడుతుంది. ఆపరేషన్, భోజనం, వసతి, మందులు, కంటి అద్దాలు అన్నీ ఉచితంగా అందించబడతాయి.

**పీవీ రావు మాట్లాడుతూ...**

బయట కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఇలాంటి ఆపరేషన్లకు ₹15,000 నుండి రూ.20,000 వరకు ఖర్చు అవుతుంది. కానీ పేదవారికి సాయం చేయాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్తంగా కేవలం రూ.220 రూపాయలకే ఈ సేవలను అందిస్తున్నాం,అని తెలిపారు. ఈ రూ.220 రక్త పరీక్షల ఖర్చుకే ఉపయోగించబడుతుందని చెప్పారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తెచ్చుకోవాలని నిర్వాహకులు సూచించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న రామగిరి మండల ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకోవాలని లయన్స్ క్లబ్ తరపున పీవీ రావు కోరారు.

# మౌలిక వసతుల పనులు వేగంగా పూర్తి చేయాలి



- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పై సమీక్షా సమావేశంలో అధికారులకు ఆదేశాలు**

**పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):**

జిల్లాలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ సమక్షంలో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...మంథని, సుల్తానాబాద్, గోదావరిఖని, ఓదెల, ధర్మారం, శ్రీరాంపూర్ మండలాల్లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్, పారిశుధ్య సదుపాయాలు డిసెంబర్ 15 నాటికి పూర్తి చేయాలి అని స్పష్టం చేశారు. అలాగే రామగుండం నగర పరిధిలో ఉన్న ఇండ్ల వద్ద సివరేజ్ లైన్లు, సెప్టిక్ ట్యాంకులు, నీటి సరఫరా, విద్యుత్ పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 5 ఇంక్లైన్ కాలనీలో అసంపూర్ణంగా ఉన్న వివిధ దశల ఇళ్లను లబ్ధిదారులే నిర్మించుకునేలా అలాట్మెంట్ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, ఆర్ అండ్ బీ ఇఇ భావ్ సింగ్, రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నవంబర్ 8 నాటికి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

- **సీఎంఆర్ రైస్ డెలివరీలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ రైస్ డెలివరీని నవంబర్ 8 నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో, అదనపు కలెక్టర్ డి. వేణు సమక్షంలో రైస్ మిల్లర్ల యాజమాన్యంతో పాటు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... 202425 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ రైస్ డెలివరీలో 99.5 శాతం పూర్తి చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. దీనికి కృషి చేసిన అధికారులు, మిల్లర్లందరికీ అభినందనలు తెలిపారు. జిల్లాలోని 11 రైస్ మిల్లుల పరిధిలో ఇంకా 29 ఏసికే రైస్ సరఫరా పెండింగ్‌లో ఉందని, అది గడువు తీరుకంటే ముందే పూర్తి చేయాలని సూచించారు. రబీ సీజన్ రైస్ డెలివరీ కూడా సమయానికి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం కేటాయింపుకు బ్యాంక్ గ్యారంటీ సమర్పణ తప్పనిసరి. అందువల్ల మిల్లర్లు గడువులోగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలి అని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఓదెల రైల్వే స్టేషన్‌ను సందర్శించిన డివిజనల్ మేనేజర్



- **ప్రయాణికుల సమస్యలను స్వయంగా తెలుసుకున్న డిఆర్‌ఎం**
- **హాల్టింగ్ ఇవ్వాలని వినతిపత్రం సమర్పణ**

**పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):**

ఓదెల రైల్వే స్టేషన్‌లో పలు సమస్యలను పరిశీలించేందుకు రైల్వే డివిజనల్ మేనేజర్ (డిఆర్‌ఎం) మంగళవారం స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయనకు స్థానిక ప్రజలు, ప్రయాణికులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రయాణికులు ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్టేషన్‌లో తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునేందుకు బెంచీలు, నీడన ఉండేందుకు షెడ్లు లేవని, కనీస సౌకర్యాలు లేక ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రైల్వే అధికారులు స్టేషన్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఓదెల రైల్వే స్టేషన్ నిత్యం ప్రయాణికులతో సందడిగా ఉండే కేంద్రంగా మారిందని, అయినప్పటికీ ఇప్పటికీ ప్రైవేటీకరణలో ఉన్నందున సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. స్టేషన్‌ను ప్రభుత్వ సెంట్రల్ రైల్వే పరిధిలోకి తీసుకురావాలని డిఆర్‌ఎంకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా దానాపూర్-అండమాన్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఓదెల స్టేషన్‌లో హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మెరుగు సారంగం, తీర్థాల కుమార్, రాకేష్, శేషు, వెంకటేశ్వర్లు, రాజేంద్ర ప్రసాద్, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో గల్లంతైన యువకుడు మృతి

- **అన్నారం బ్యారేజ్ వద్ద మృతదేహం లభ్యం**

**పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):**





మంథని మండలం మల్రివాడ గ్రామానికి చెందిన రావికంటి సాయి (30) అనే యువకుడు గోదావరిలో మృతదేహంగా లభ్యమయ్యాడు. వివరాల ప్రకారం — సోమవారం సాయి గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లి గల్లంతయ్యాడు. అతడి గురించి సమాచారం అందుకున్న వెంటనే మంథని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. అయితే గల్లంతైన యువకుడి ఆచూకీ కోసం విస్తృతంగా గాలించినా ఫలితం దొరకలేదు. మంగళవారం మధ్యాహ్నం అన్నారం బ్యారేజ్ వద్ద ఒక మృతదేహం తేలియాడుతుందని సమాచారం రావడంతో, పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. తరువాత కుటుంబ సభ్యులను పిలిపించి గుర్తింపు చేయగా, అది రావికంటి సాయి మృతదేహమే అని నిర్ధారించారు. ఈ ఘటనతో మల్రివాడ గ్రామంలో విషాదం నెలకొంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు




**పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):**

సుల్తానాబాద్ ప్రాంతంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొని జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా మారింది. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో జగిత్యాల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలలో ఈ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి సాయి గణేష్ మరియు తొమ్మిదో తరగతి విద్యార్థి ఎస్. సాత్విక్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. వీరిద్దరూ తాము ప్రదర్శించిన ఆటతీరు, క్రమశిక్షణ, జట్టు ఆత్మతో ఎంపిక కమిటీని ఆకట్టుకుని ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మహారాష్ట్రలోని షిరిడిలో జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ మరియు ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను ఘనంగా అభినందించారు. వారు మాట్లాడుతూ...మా విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా అగ్రగాములుగా నిలుస్తుండటం ఎంతో ఆనందదాయకం. ఇది ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే రాష్ట్ర, జాతీయ స్థాయికి చేరుకోవడం ఎవరికీ అసాధ్యం కాదు అని తెలిపారు. ఇక వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ, సతీష్, మమత ఈ విద్యార్థులకు శిక్షణ అందించి వారిని జాతీయ స్థాయికి చేర్చడంలో ముఖ్య పాత్ర పోషించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలుపుతూ, జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి రాష్ట్రానికి పేరును తీసుకురావాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని సాయి గణేష్, సాత్విక్‌లను ఘనంగా అభినందించారు.

## సింగరేణి కళారత్నం రాధాకృష్ణకు ఘన సత్కారం

**పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):**

సింగరేణి ఆర్జీ3 ఏరియా ఓసిపి 1 కన్వేయర్ ఆపరేటర్, ప్రముఖ కళాకారుడు కొండ్ర రాధాకృష్ణను సహచరులు ఘనంగా సన్మానించారు. 2026 ఏప్రిల్‌లో ఉద్యోగ విరమణ చేయబోతున్న ఆయనను మందమర్రి సిఈఆర్ క్లబ్‌లో జరుగుతున్న సాంస్కృతిక పోటీల సందర్భంగా శాలువాతో సత్కరించారు. 1992లో సింగరేణిలో చేరిన రాధాకృష్ణ క్రీడా, సాంస్కృతిక రంగాల్లో రాణించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో పలు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కళాకారులు, ఐఎన్టీయూసీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా రాధాకృష్ణ ఆలపించిన లలితగీతం, గజల్ ప్రేక్షకులను అలరించాయి.



# సింగరేణిలో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **ఐఎన్టియుసిసెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్**

**పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):**

సింగరేణి సంస్థలో కార్మికుల పెండింగ్ సమస్యలు అత్యంత కీలక దశలో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించకపోతే తీవ్ర ఆందోళనలు తప్పవని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ బి. జనక్ ప్రసాద్ హెచ్చరించారు. ఆర్జీ2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడారు.

**జనక్ ప్రసాద్ మాట్లాడుతూ...**

గుర్తింపు సంఘం వైఫల్యం, యాజమాన్యం మొండి వైఖరి కారణంగా సింగరేణి కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఇక వాయిదా వేయకూడదు. పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలి, అని గట్టిగా డిమాండ్ చేశారు. గత తొమ్మిది నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని, ఇన్వలిడేషన్ కాని కార్మికులకు రివ్యూ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. మెడికల్ పూర్తయి నియామక ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్న దాదాపు 300 మందికి తక్షణమే నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన బదిలీ విధానం, కనీస 150 మస్టర్ల సర్క్యులర్ వంటి చర్యలను



వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కంపెనీ లెవల్ స్ట్రక్చర్ మరియు జెసిసి సమావేశాలను త్వరితగతిన నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**ఇంటి కల నెరవేర్చే ప్రణాళిక:**

సింగరేణి కార్మికులందరికీ సొంత ఇల్లు కల నెరవేర్చే దిశగా ఐ ఎన్ టి యు సి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందని, ఇప్పటికే సంబంధిత మంత్రులతో చర్చలు జరిగాయని వెల్లడించారు. కార్మికులపై పెర్క్స్ మీద ఉన్న ఇన్‌కమ్ ట్యాక్స్ భారం తొలగించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని, త్వరలోనే మాఫీ ప్రకటించనున్నట్లు చెప్పారు. మారుపేర్ల మార్పులు, విజిలెన్స్ కేసుల పరిష్కారం, డిస్మిస్ కార్మికుల పునరుద్ధరణ, కేడర్ స్కీమ్ అమలు తదితర అంశాలను కూడా తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జనక్ ప్రసాద్ ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన పలు విజయాలను ప్రస్తావించారు: కొత్త బొగ్గు గనుల ప్రారంభం ద్వారా సింగరేణికి కొత్త ఊపిరి వచ్చింది. సింగరేణి కార్మికులకు 34% లాభాల వాటా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 లాభాల వాటా,జేబీసీసీఐ లో ఐఎన్టియుసి కృషి ఫలితంగా రూ.1,03,000 పిఎల్ఆర్ బోనస్, రాష్ట్ర ప్రభుత్వ కృషితో రూ. 1 కోటి ప్రమాద బీమా పాలసీ (ప్రీమియం లేకుండా) అమలులోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మికుల పక్షానే నిలిచింది. ఇప్పుడు యాజమాన్యం కూడా అదే దిశగా అడుగులు వేయాలి, అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, వైస్ ప్రెసిడెంట్లు వద్దేపల్లి దాస్, కె. సదానందం, జనరల్ సెక్రటరీలు ఎం.డి. అక్రం, వికాస్ కుమార్ యాదవ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ, నాచగొని దశరథం గౌడ్, గడ్డం తిరుపతి, మహిళా నాయకురాలు లలిత శ్రీ, అలాగే సెంట్రల్ నాయకులు వి. అశోక్, సురేష్, మధు, రాజ్ కుమార్, రంజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

- **కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి పిలుపు**

**పెద్దపల్లి, నవంబర్ 4 (డీడీ9 వార్త):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి, పార్టీ భావజాలాన్ని మరింత బలపరచాలని సిపిఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.

మంగళవారం స్థానిక భాస్కరరావు భవనంలో జరిగిన సిపిఐ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశంలో, అధ్యక్షత వహించిన కామ్రేడ్ కే. కనకరాజు నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకరన్న హాజరై కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజల కోసం, స్వాతంత్ర సాధన కోసం నిరంతరం పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ ఈ ఏడాది డిసెంబర్ 26న శత వసంతాలు పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నాము,అని తెలిపారు. అదే విధంగా, రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే సిపిఐ శతాబ్ది ఉత్సవాల జీపు జాతా ఆదిలాబాద్ జోడేఘాట్ నుండి ప్రారంభమై రాష్ట్రం అంతా పర్యటించనున్నదని చెప్పారు. ఈ జాతా నవంబర్ 16న గోదావరిఖని, పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాలకు రానుందని, ఆ సమయంలో అన్ని ప్రాంతాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, సానుభూతిపరులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జాతాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి అప్పగిస్తూ, ప్రజా సంపదను అదానీ-అంబానీల జేబుల్లోకి నెడుతున్న మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. దేశంలో ప్రజా రంగ రక్షణకు, రైతు-కూలీ-కార్మికుల హక్కుల కోసం మళ్లీ కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు ఉధృతం చేయాలి, అన్నారు. అలాగే, ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికలు దేశ రాజకీయ దిశను మారుస్తున్నాయని, ప్రజల మద్దతు మళ్లీ ఎడమపక్షాలకు రావడం దేశ భవిష్యత్తుకు శుభసూచకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోష్క మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి సునీల్, తాళ్లపల్లి మల్లయ్య, మడ్డి ఎల్లయ్య, మార్కపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వైవీ రావు, మాటేటి శంకర్, రామచందర్, జిగురు రవీందర్, ఆరేపల్లి మానస్ కుమార్, బాలసాని లెనిన్, రేణికుంట్ల ప్రీతం, కల్లెపల్లి నవీన్, చంద్రశేఖర్, రంగు శ్రీనివాస్, తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తుడుం దెబ్బ మేడారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా గడిగ సునీల్

**తాడ్వాయి (నవంబర్ 04డిడి 9వార్త) :-**



తాడ్వాయి మండలం , మేడారం గ్రామ పెద్దల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా గ్రామ పెద్ద మనుషుల మాజీ సర్పంచ్ చీడం బాబురావు , సిద్దబోయినా స్వామి పూజారి , పీరీల వెంకన్న ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షునిగా గడిగ సునీల్ , వట్టం సురేష్, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పీరీల వినోద్, సహాయ కార్యదర్శిగా వట్టం నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఆలం శంకర్, అధికార ప్రతినిధిగా సిద్ధబోయిన రవి, స్పోర్ట్స్ ఫోక్ పర్సన్ కోట ప్రసాద్, కోశాధికారి ఆలం సమ్మారావు, ప్రసార కార్యదర్శి ఆలం సుధీర్ **ఎన్నుకోవడం జరిగినది.**

ఎన్నికైన అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ ఆదివాసీల పైన జరుగుతున్న సమస్యల పైన పోరాటం మరియు ఫలితాల చేదాక మేడారంలో రెండో పంట నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి రోడ్లు వెడల్పు చేస్తున్న క్రమంలో భూములు కోల్పోతున్న ప్రజలకు నష్టపరిహారం ఇవ్వాలి గత 20 సంవత్సరాల నుండి ఆదివాసీ ప్రజలు పోడు సాగు చేసుకుంటున్న పట్టాలు రాలేదు. ఈ ప్రభుత్వం అయినా ఆదివాసీ లకు పట్టాలు ఇవ్వాలి షెడ్యూల్ ఏరియా లో ఐటిడిఎ ద్వారా , విడిసి వర్కులు ఆదివాసుల కు ఇవ్వాలి కానీ గత ప్రభుత్వాలు చేసినట్లు ఈ ప్రభుత్వం కూడా అది ధోరణిలో పోతుంది ట్రైబల్ వెల్ఫేర్ వర్కులు , పంచాయతీరాజ్ వర్కులు ఆర్డబ్ల్యూఎస్ వర్కులు అన్ని కూడా టెండర్లు పేరు తో ఆదివాసీల ను మోసం చేస్తున్నారు నా యొక్క ఎన్నిక కు సహకరించిన గ్రామ పెద్ద మనుషులు యూత్ సభ్యులు సంఘాల నాయకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.

# బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పునఃస్థాపన ను పరిశీలించిన అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి

**కామారెడ్డి,(బాన్సువాడ)నవంబర్ 04(డిడి9 వార్త):**

నస్రుల్లబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్ గ్రామంలో నేషనల్ హైవే - 765D రోడ్డు విస్తరణ పనుల ప్రభావం వల్ల తొలగించాల్సిన డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పునఃస్థాపన విషయమై మంగళవారం అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఎస్పీ విట్టల్ , తహసీల్దార్ నస్రుల్లబాద్ కె. సువర్ణ, మాజీ సర్పంచ్ రాము, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాజు, గ్రామ పెద్దలు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో రోడ్డు విస్తరణ కారణంగా విగ్రహం తొలగించాల్సిన పరిస్థితులు వివరించగా గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరించారు. గ్రామంలో విగ్రహం పునఃస్థాపనకు అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని కూడా గుర్తించి, అధికారులు గ్రామ పెద్దల తో చర్చించి అంబేద్కర్ విగ్రహాన్ని గౌరవప్రదంగా కొత్త స్థలంలో ప్రతిష్ఠించడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రజలు కూడా సహకరించనున్నట్లు హామీ ఇచ్చారు. అధికారులు సమన్వయంతో విగ్రహ పనఃస్థాపన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.



# రామారావు ను హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేసి శిక్షాపడేలా చూడాలి

- **సిపిఐ ఎం మండల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**
- **మండల సీపీఐ ఎం కార్యదర్శి కొమ్ము శ్రీను**

**తిరుమలాయపాలెం, నవంబర్ 4, ( డిడి 9 వార్త )**




తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు సామినేని రామారావును గుండాలు హత్యజేసి చంపటానికి నిరసిస్తూ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన సభ మంగళవారం నిర్వహించారు ఈ యొక్క సభకు దాసరి మహేంద్ర అధ్యక్షతన జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసి పనిచేసిన రామారావు హత్య చేయటం దుర్మార్గమని హత్య చేసిన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం నిర్మించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు ఎప్పుడు ప్రజా సమస్యలపై పనిచేసే సిపిఎం నాయకులు సమస్యలపై తప్ప వ్యక్తిగత పోరాటాలు ఎన్నడూ దాడులు దౌర్జన్యాలకు దూరమని అట్లాంటి సిపిఎం నాయకులు పై దాడులు చేస్తే భవిష్యత్తులో పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు బీ.రాజేష్ రాథోడ్ బింగి రమేష్ అంగిరేకుల నరసయ్య కొలిచలం స్వామి వర్షపుంగు వీరన్న నేరుసుల వెంకటేష్ కొమ్ము నాగేశ్వరరావు పప్పుల ప్రసాద్ గుండాల వెంకన్న నాగన్న రాఘవులు దొడ్డెట్టి నిర్మలారావు దొడ్డ లింగస్వామి ముత్తయ్య ఉమేష్ ధర్మచారి గుండ్లమల్ల ఉపేందర్ గోపోజు రవి సిపిఐఎం మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ మేడారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా గడిగ సునీల్

**తాడ్వాయి (నవంబర్ 04డిడి 9వార్త) :-**

తాడ్వాయి మండలం , మేడారం గ్రామ పెద్దల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా గ్రామ పెద్ద మనుషుల మాజీ సర్పంచ్ చీడం బాబురావు , సిద్దబోయినా స్వామి పూజారి , పీరీల వెంకన్న ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షునిగా గడిగ సునీల్ , వట్టం సురేష్, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పీరీల వినోద్, సహాయ కార్యదర్శిగా వట్టం నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఆలం శంకర్, అధికార ప్రతినిధిగా సిద్ధబోయిన రవి, స్పోర్ట్స్ ఫోక్ పర్సన్ కోట ప్రసాద్, కోశాధికారి ఆలం సమ్మారావు, ప్రసార కార్యదర్శి ఆలం సుధీర్ **ఎన్నుకోవడం జరిగినది.**

ఎన్నికైన అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ ఆదివాసీల పైన జరుగుతున్న సమస్యల పైన పోరాటం మరియు ఫలితాల చేదాక మేడారంలో రెండో పంట నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి రోడ్లు వెడల్పు చేస్తున్న క్రమంలో భూములు కోల్పోతున్న ప్రజలకు నష్టపరిహారం ఇవ్వాలి గత 20 సంవత్సరాల నుండి ఆదివాసీ ప్రజలు పోడు సాగు చేసుకుంటున్న పట్టాలు రాలేదు. ఈ ప్రభుత్వం అయినా ఆదివాసీ లకు పట్టాలు ఇవ్వాలి షెడ్యూల్ ఏరియా లో ఐటిడిఎ ద్వారా , విడిసి వర్కులు ఆదివాసుల కు ఇవ్వాలి కానీ గత ప్రభుత్వాలు చేసినట్లు ఈ ప్రభుత్వం కూడా అది ధోరణిలో పోతుంది ట్రైబల్ వెల్ఫేర్ వర్కులు , పంచాయతీరాజ్ వర్కులు ఆర్డబ్ల్యూఎస్ వర్కులు అన్ని కూడా టెండర్లు పేరు తో ఆదివాసీలను మోసం చేస్తున్నారు నా యొక్క ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్ద మనుషులు యూత్ సభ్యులు సంఘాల నాయకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.




# బయోమాస్ పిల్లెట్స్ మినీ పరిశ్రమ దరఖాస్తు తిరస్కరణ

**నిజామాబాద్ జిల్లా బోధన్, నవంబర్ 04(డిడి9 వార్త) :**

సాలూర గ్రామ పంచాయతీ పరిధిలో బయోమాస్ పిల్లెట్స్ మినీ పరిశ్రమ ఏర్పాటు అంశంపై మంగళవారం ప్రత్యేక అధికారి శశిభూషణ్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సభలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు హాజరై దరఖాస్తుపై చర్చించారు. పరిశ్రమపై సరైన అవగాహన లేకపోవడం మరియు కాలుష్య ప్రమాదం పై ఉన్న భయాందోళనలను గ్రామ ప్రజలు అధికారులకు తెలియజేశారు. ప్రజల విజ్ఞప్తి, భయాలను పరిగణలోకి తీసుకున్న ప్రత్యేక అధికారి శశిభూషణ్, ఈ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయం ప్రకటించారు. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

